చిత్తూ చిత్తూల బొమ్మ.. శివుని ముద్దుల గుమ్మ..

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ మహిళలు ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ప్రధాన కూడళ్లు, ఆలయాల వద్ద మహిళలంతా తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఉంచి లయబద్ధంగా తిరుగుతూ పాటలు పాడారు. అనంతరం స్థానికంగా ఉన్న చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. ఎన్టీపీసీ రామగుండం పర్మనెంట్ టౌన్‌షిప్‌తో పాటు అన్నపూర్ణ కాలనీ, మల్కాపూర్, నర్రాశాలపల్లె, జంగాలపల్లె, ఇందిరమ్మ కాలనీ, మేడిపల్లి, పలు ప్రాంతాల్లో ఘనంగా జరుపుకున్నారు. జూలపల్లి మండలం కోనరావుపేటలో ఎంపీపీ రమాదేవి, కీచులాటపల్లె, తెలుకుంట, చీమలపేట, వెంకట్రావుపల్లె గ్రామాల్లో సర్పంచులు శకుంతల, పద్మ, తోంటి పద్మ, రాధ, ఎంపీటీసీలు కాచాపూర్ శ్రీలత, పల్లె స్వరూప వెంకట్రావుపల్లెలో బతుకమ్మ ఆడి పాడారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, వైస్ ఎంపీపీ రమేశ్, సర్పంచుల ఫోరం, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు నర్సింహయాదవ్, వెంకటేశం శుభాకాంక్షలు తెలిపారు. ఎలిగేడు మండలంలో జరిగిన వేడుకల్లో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ మండిగ రేణుక, ఎంపీపీ తానిపర్తి స్రవంతి, సర్పంచులు సింగిరెడ్డి ఎల్లవ్వ, దుగ్యాల శ్వేత, భూర్ల సింధూజ, తంగెళ్ల స్వప్న, దేవరనేని ప్రభావతి, చిలుముల సౌమ్య, ఎంపీటీసీలు కొత్తిరెడ్డి ప్రేమలత, నారగోని ఎల్లవ్వ, ఇరుగురాల సావిత్రమ్మ, తూడి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. ముత్తారం మండలం ముత్తారం, ఓడెడ్, అడవిశ్రీరాంపూర్, పారుపల్లి, ఖమ్మంపల్లిలో బతుకమ్మలను మానేరులో నిమజ్జనం చేశారు. ఇతర గ్రామాల్లో చెరువులు, కాలువల్లో నిమజ్జనం చేశారు. –పెద్దపల్లిరూరల్/గోదావరిఖని/రామగుండం/సుల్తానాబాద్/జ్యోతినగర్/సుల్తానాబాద్‌రూరల్/ధర్మారం/ఓదెల/గోదావరిఖనిటౌన్/రామగిరి/జూలపల్లి/ముత్తారం/ఎలిగేడు/యైటింక్లయిన్‌కాలనీ/కాల్వశ్రీరాంపూర్/కమాన్‌పూర్


పెద్దపల్లిలో శ్రీవేంకటేశ్వరుని అవతారంలో తయారుచేసిన బతుకమ్మతో మహిళలు


సుల్తానాబాద్‌రూరల్: నెత్తిన బతుకమ్మతో వైస్ ఎంపీపీ స్వప్న


ముత్తారంలో..


అడ్డగుంటలో..


ధర్మారంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కమాన్‌పూర్: పిల్లిపల్లెలో..


జ్యోతినగర్: బతుకమ్మలతో యువతులు


యైటింక్లయిన్‌కాలనీ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


జ్యోతినగర్: లింగాకృతిలో బతుకమ్మ


యైటింక్లయిన్‌కాలనీలో నెత్తిన బతుకమ్మతో చిన్నారి


జూలపల్లి: కోనరావుపేటలో బతుకమ్మతో ఎంపీపీ రమాదేవి


ఎన్టీపీసీ పీటీఎస్‌లో బతుకమ్మతో కార్పొరేటర్ కొలిపాక సుజాత


కొలనూర్‌లో..


బేగంపేటలో..


రామగుండం: దుర్గామాత మండపంలో..


రంగంపల్లిలో..


మంథనిలోని గాంధీచౌక్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


గోదావరిఖని: సప్తగిరి కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


పెద్దపల్లిలో కోలాటాల సందడి


పెద్దపల్లిలో బతుకమ్మతో యువతి

అవినీతి రహిత పాలనకు కృషి


ఎమ్మెల్యే అభ్యర్థి సోమారపు తరఫున మహిళల ప్రచారం

రామగుండం: నియోజకవర్గంలో అవినీతి రహిత పాలనకు కృషి చేద్దామని, అందుకు స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటున్న సోమారపు సత్యనారాయణను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని మహిళలు కోరారు. ఆదివారం అంతర్గాం మండల కేంద్రంలోని టీటీఎస్ అంతర్గాంలో అధిక సంఖ్యలో మహిళలు ఇంటింటా తిరుగుతూ సోమారపు సత్యనారాయణ గెలుపునకు కృషి చేయాలని కోరారు. టీటీఎస్ అంతర్గాం మహిళలు పాల్గొన్నారు.

దుర్గామాత పాహిమాం..

ఎలిగేడు/జూలపల్లి: 8 రోజులుగా దేవి శరన్నవ రాత్రోత్సవాలను భక్తులు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఎలిగేడు మండలం ముప్పిరితోట, లాలపల్లి, ఎలిగేడులోని శ్రీషిర్డీసాయిబాబా ఆలయం, బీసీ కాలనీ(శ్రీశ్రీనగర్), వాటర్ ట్యాంకు దగ్గర, శివాలయంలో పూజలు నిర్వహించారు. జూలపల్లి మండల కేంద్రంలోని శ్రీ రావుల మల్లికార్జున స్వామి ఆలయ ఆవరణలో మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కోడూరి మహేశ్ కుటుంబ సమేతంగా పూజలు చేశారు.


ఎలిగేడులో దుర్గామాతగా దర్శనం


జూలపల్లిలో మహిషాసురమర్దినిగా..

నాసిరకం పనులతో బయటపడుతున్న అవినీతి

కమాన్‌పూర్: గోదావరి నదిపై రూ.కోట్లతో నిర్మించిన లక్ష్మి బ్యారేజ్‌లో నాసిరకం పనులతో కాళేశ్వరంలో ప్రాజెక్టులో జరిగిన అవినీతి బయటపడుతోందని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వైనాల రాజు ఆరోపించారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మోహన్, నర్సగౌడ్, రమేశ్, తిరుపతి, అన్వర్, శంకర్, రాజయ్య, అప్సర్, రవి తదితరులు పాల్గొన్నారు.

బంధుమిత్రులతో సంతోషంగా ఉండాలి



జ్యోతినగర్: ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలందరూ బతుకమ్మ, దసరా పండుగను ప్రశాంత, స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలని ఎన్టీపీసీ ఎస్సై బి.జీవన్ సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడారు. బతుకమ్మ, షమీ పూజలు సంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలన్నారు. దసరా రోజు అందరూ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, గొడవలు, అల్లర్లకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసులకు సహకరించాలని కోరారు.